శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## రైతుగా మారి వరి కోతను కోసిన ఎమ్మెల్యే



**కావలి రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రా మంలోని తన పొలంలో సాగుచేసిన వరి పంట కోతకు సిద్దంగా వుండటంతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తలపాగా వేసుకొని కొడవలి చేతబట్టి రైతు లాగా వరి కోత కోసి రైతు బిడ్డే అని అక్కడ వున్న అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్‌రెడ్డి మాట్లాడారు. రైతులకు అండగా వుండి వారి శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవే శపెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అందరూ వుండాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో కావలి నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువచేసి ముఖ్యంగా రైతులకు అండగా వుంటూ కావలి నియోజకవర్గంలో ఏ ఒక్క ఎకరా కూడా ఎండనీయకుండా నీటి సౌకర్యాన్ని కల్పించి రైతుల మన్ననలు పొందిన కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వరి కోత కోసి రైతు బిడ్డ అని నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెట్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పందిటి కామరాజు, వైసిపి నాయకులు ఈతముక్కల బాలమురళీరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పట్టపగలే 5 లక్షలు చోరీ



**కోవూరు,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** ఓ రిటైర్డ్ ఉద్యోగి కుటుంబ అవసరం నిమిత్తం బ్యాంకుకు వెళ్లి తన ఖాతాలో నుంచి 5 లక్షల ఊపాయలు డ్రా చేసుకుని తిరిగి ఇంటికి వస్తుండగా ఇనమడుగు సెంటర్‌లో గేటు వేసి ఉండడంతో తన స్కూటీని పార్కు చేసి పక్కన మెకానిక్ షాపులో మాట్లాడుతుండగా గుర్తు తెలియని వ్యక్తి స్కూటీ సీటును పెకిలించి అందులో ఉన్న 5 లక్షల రూపాయలు తీసుకుని పరారి అయిన సంఘటన కోవూరు పట్టణ పరిధిలోని ఇనమడుగు సెంటర్‌లో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై డి. వెంకటేశ్వరరావులు పరిశీలించారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి పి. రామకృష్ణ కుటుంబ అవసరం నిమిత్తం బుధవారం కోవూరులోని రైల్వే రోడ్డులో ఉన్న స్టేట్ బ్యాంక్‌కు వెళ్లి 5 లక్షల రూపాయలు నగదు డ్రా చేశాడు. ఈ డబ్బును ప్లాస్టిక్ కవర్‌లో చుట్టి స్కూటీ సీటును తీసి అందులో దాచాడు. తీరా ఇంటికి బయలుదేరే సరికి ఇనమడుగు సెంటర్‌లో రైల్వే గేటు వేసి ఉంది. రోడ్డు పక్కన స్కూటీ పార్కు చేసి మెకానిక్ షాపులో మాట్లాడుతూ ఉండగా గుర్తు తెలియని వ్యక్తి స్కూటీ సీటును పెకిలించి అందులో ఉన్న 5 లక్షల రూపాయలు తీసుకుని ఉడాయించారు. పట్టపగలే ఈ తతంగం జరుగుతున్నా ఎవరూ కూడా దానిని గమనించకపోవడం విశేషం. ఈ మేరకు సంఘటనా స్థలానికి వెళ్లిన సీఐ ఆ ప్రాంతంలో ఉన్న టెంకాయల అంగడి, మెకానిక్ షాపు వారితో పలు విషయాలను వారిని ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ విధంగా బ్యాంకులకు వెళ్లి డబ్బులు డ్రా చేసే విషయంలో సంబంధిత ఖాతాదారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు బాధితుడు కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీనికి సంబంధించి సీసీ ఫుటేజ్‌లను బ్యాంకులోనూ, ఇనమడుగు సెంటర్‌లోనూ పోలీసులు పరిశీలిస్తున్నారు. పట్టపగలే స్కూటీలో దాచి ఉన్న నగదును చోరీ చేయడం పట్ల పట్టణంలో చర్చనీయాంశం అయింది. ఎవరో బ్యాంకు నుంచి నిధులు డ్రా చేసిన విషయం పసిగట్టి అక్కడి నుంచి రామకృష్ణను ఫాలో అయి వచ్చారని పోలీసులు నిశితంగా పరిశీలించారు.

## గృహసారధులు జగన్ రథచక్రాలు : ఎమ్మెల్యే



**అనంతసాగరం,ఫిబ్రవరి8ప్రభాతవార్త:** గృహసారధులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రథ చక్రాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అనంతసాగరంలోని నేషనల్ ఫంక్షన్‌హాల్లో సచివాలయ మండల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి అధ్యక్షతన గృహసారధులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి , నియోజకరవ్గ పరిశీలకులు సింగసాని గురుమోహన్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహసారధులు రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆయన స్ఫూర్తిగా ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం, తమ సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరు మీద ఎంజిఆర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేశామన్నారు. గురుమోహన్ మాట్లాడుతూ గృహసారధులు ప్రతి ఇంటికి వెళ్ళి జగనన్న అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో వివరాలు తెలుసుకోవాలన్నారు. గృహసారధుల బాధ్యతలు, విధులు గురించి ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ, వైఎస్ఆర్‌సిపి ప్రచార కార్యదర్శి బిజివేముల ఓబులురెడ్డి, క్రీడల డైరెక్టర్ కాలువ నర్సింహులు, సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, గ్రామ సర్పంచ్ బొగ్గా శోభ , వైకాపా నాయకులు సుబ్బారెడ్డి, ఎద్దుల శ్రీనివాసులురెడ్డి, బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, గౌరవరం సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు, బొమ్మవరం సర్పంచ్ కె.లక్ష్మీదేవి, సచివాలయ కన్వీనర్లు బట్రెడ్డి పోలిరెడ్డి, ముక్కుమస్తాన్‌గౌడ్, కలువాయి రోసిరెడ్డి, గ్రామ వాలంటీర్లు పాల్గొనా న్నరు.

## చాపురాళ్ళపల్లిలో రెవెన్యూ,అటవీశాఖ భూముల సర్వే



**అనంతసాగరం,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం చాపురాళ్ళపల్లిలో బుధవారంనెల్లూరుజిల్లా జాయింట్ కలెక్టర్ కుర్మానాథ్, జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంయుక్తంగా సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా రెవెన్యూ, అటవీశాఖ భూముల వివరాలను అనంతసాగరం మండల తహ సిల్దార్ అన్నదాత వెంకటరమణరావును అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధికారులు అడవుల్లోకి వెళ్ళి రెవె న్యూ, అటవీభూముల హద్దులను పరిశీలించారు. మళ్ళీ సంయుక్త సమావేశం , సంయుక్త సర్వే నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు అటవీశాఖ రేంజర్ రామకొండారెడ్డి, డిఆర్‌ఒలు, బీట్ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలో తహసీల్దారులు బదిలీ

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** నెల్లూరు జిల్లాలో తహసీల్దారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. వివరాల్లోకి వెళ్తే రాపూరు తహసీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న శ్యాంసుందర్ రాజు సీతారామపురంకు, సైదాపురంలో డిప్యూటీ తహసీల్దారుగా పని చేస్తున్న విజయలక్ష్మిని సైదాపురం మండలానికి, సంగం డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మీ ప్రసన్నను సంగం మండలానికి తహసీల్దారుగా, వెంకటాచలంలో డిప్యూటీ తహసీల్దారఉగా విధులు నిర్వర్తిస్తున్న సుభాషిణిని రాపూరు తహసీల్దారుగా ప్రమోషన్ ఇస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## సర్వేపల్లి నుంచి హ్యాట్రిక్ సాధిస్తాం : మంత్రి కాకాణి

**వెంకటాచలం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** రాజకీయాల్లో ఉన్నంతవరకు సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని, మూడోసారి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిపై హ్యాట్రిక్ సాధించడం తథ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామదాసు కండ్రిగ గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు షాజహాన్ ఆధ్వర్యంలో మహిళలు ఘనంగా మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి సర్వేలో వైసీపీ వెనుకబడి ఉందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 14.4 శాతం సర్వేపల్లి నియోజకవర్గంలో వైసీపీ ముందంజలో ఉందని, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అభ్యర్థిపై అయితే 19 శాతం ఆధిక్యతతో ఉందని సర్వేలు వెల్లడించడం జరిగిందన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వం 2024 లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. తెలుగు దేశం పార్టీ పూర్తిగా బంగాళాఖాతంలో కలిసిపోయిందని ఆరోపించారు. ఇప్పటికే గడప గడప కార్యక్రమంలో ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల విషయంలో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల ముంగిటకు చేర్చి ప్రజల గుండెల్లో ముఖ్యమంత్రి చిరస్థాయిగా నిలిచారన్నారు. ఎవరు ఎన్ని సర్వేలు చేసినా రాష్ట్రంలో వైసీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సందర్భంగా రామదాసు కండ్రిగ గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకుని సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో సుస్మిత, ఉప ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, సర్పంచు నాజూబీ, వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, వైసీపీ అదికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య, మోహన్‌నాయుడు, భాస్కర్‌నాయుడు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ ప్రజాప్రతినిధులు ఎవ్వరికి భయపడవద్దు

**నెల్లూరు,ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు రూరల్ ప్రాంతంలోని ప్రజా ప్రతినిదులు ఎవ్వరికి భయపడాల్సిన అవసరం లేదని, పార్టీని నమ్ముకున్న వారికి తాము అండగా ఉంటామని ఎంపీ, నెల్లూరు రూరల్ వైకాపా ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి బరోసా కల్పించారు. బుదవారం నగరంలోని స్థానిక ఆయన కార్యాలయంలో రూరల్ ప్రాంత ఎంపిటీసీలు, సర్పంచ్‌లు,సొసైటీ చైర్మన్స్‌లతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతు రూరల్‌లో ప్రజా ప్రతినిధులకు అండగా ఉండి అబివృద్ధికి కృషిచేస్తామన్నారు. ఇంతమంది ప్రజా ప్రతినిధులు తనకు మద్దతు తెలిపేందుకు రావటం చాటా సంతోషంగా ఉందన్నారు. రూరల్ నియోజకవర్గం తనకు కొత్తఏమీ కాదని, ఐదేళ్ల ఈ ప్రాంతంలో అభివృద్ది పనులు చేశామని గుర్తుచేశారు. జెడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, డీసీసీ మాజీ అధ్యక్షులు ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి మద్దతు తమకే ఉందన్నారు. రానున్న రోజుల్లో రూరల్‌లో గడపగడపకు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టనున్నామని, అన్నీ ప్రాంతాలు పర్యటించి అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషచేస్తామని హామీ ఇచ్చారు. తమ నాయకులతోపాటూ ప్రజలపై ఎవరైనా దౌర్జన్యాలు, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు స్వర్ణవెంకయ్య, అలాబక్షు, నరసింహారావు, యేసునాయుడు తదితరులు పాల్గొన్నారు.



## పొట్టకూటకోసం వస్తే....పుత్రశోకం మిగిలింది

**పొదలకూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** బ్రతకలేక పొట్ట చేతపట్టుకొని సుదూర ప్రాంతాల నుండి బ్రతుకుదామని వస్తే భగవంతుడు ఇక్కడ కూడ చిన్న చూపు చూశాడు. కళ్ల ముందే కన్నబిడ్డను కానిరాని లోకాలకు తీసుకొని వెళ్లాడని ఆతల్లిదండ్రులు బిడ్డ మృతదేహం వద్ద గుండెలు పగిలేలా రోదించిన విషాద సంఘటన పొదలకూరులో చోటు చేసుకుంది. పొదలకూరు పోలీసులు వివరాల మేరకు తూర్పు గోదావరి జిల్లా గంగవరం మండలం రాజారం గ్రామస్తులుకూలి పనుల నిమిత్తం జామాయిల్ కర్ర కొట్టేందుకు ఆ జిల్లా నుండి 60 మంది కూలీలు పొదలకూరు పంచాయితీలోని చిట్టేపల్లి తిప్పవద్ద ఐటిఐ కాలేజి సమీపాన జామాయిల్ తోటలో పనికి వచ్చారు.

ఈ నేపద్యంలో బుధవారం యధావిధిగా కూలీలు యదావిధగా తమ పనులు చేసుకుంటున్న నేపద్యంలో కర్రసం పార్వతీ,రాంబాబు దంపతుల బిడ్డ దుర్గాకౌసిక్ దొర (4) ఆడుకుంటు సమీపంలో ఉన్న వాగు వైపు నడుచుకుంటు వెళ్లి ప్రమాదవశాత్తు వాగులో పడిపోవడంతో కూలీలు గమనించక పోవడంతో బిడ్డ ప్రాణాలు కోల్పోయాడు. కొద్ది సమయంలో గడిచిన తరువాత బిడ్డ కనబడని పరిస్థితులలో తల్లిదండ్రులు ఆత్రుతో వెతకగా సమీపంలో ఉన్న వాగులో తేలిఆడడంతో ఉక్కిరి బిక్కిరి అయిన తల్లిదండ్రులు తోటి సహాయకులతో వాగులో దూకి బిడ్డను ఒడ్డుకు చేర్చి హుటాహుటిన పొదలకూరు ఆసుపత్రికి చేర్చారు. అప్పటికే బిడ్డ ప్రాణాలు కోల్పోయాడనే విషయాన్ని వైద్యులు తేల్చడంతో తల్లిదండ్రులు గుండెలు పగిలేలా రోదించారు. ఈఘటన చేసినతోటి కూలీలు కన్నీటి పర్యంతమైయ్యారు. ఈమేరకు పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## జిల్లా కలెక్టర్‌ను కలసిన కోన సహాయక కమీషనర్

**పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి8 ప్రభాతవార్త** ప్రముఖపుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి బుదవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబును మర్యా దపూర్వకంగా కలుసుకున్నారు. కోన ఇఓగా భాద్యతలు చేపట్టిన అనంతరం ఆయన కలెక్టర్‌ను మొదటిసారిగా కలుసుకోని ఆయనకు అర్చక స్వాములచే వేద ఆశీర్వచనాలు అందజేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను, స్వామి వారి చిత్రపతాన్ని అందజేసి దేవస్థానం అభివృద్ధికి చెందిన పలు విషయాలను కలెక్టర్‌కు వివరించారు. ఈయన వెంటఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు సీతారామయ్య స్వామి వున్నారు.



## జామాయిల్ దగ్ధం

**చేజర్ల,ఫిబ్రవరి8ప్రభాతవార్త:**చేజర్ల మండలం ఆదూరుపల్లిలో అటవీశాఖకు చెందిన జామాయిల్‌తోట దగ్ధమైన సంఘటన బుధవారం సాయంత్రం జరిగింది. చిత్తలూరు-ఆదూరుపల్లి మార్గమధ్యంలో అటవీశాఖ ఆధ్వర్యంలో సాగులో ఉన్న జామాయిల్ మొక్కలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో మంటలు రేగాయి. ఆమార్గంలో వెళుతు న్నవారు గమనించిన అటవీసిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన అటవీశాఖ సి బ్బంది మంటలను అదుపుచేశారు. ఈప్రమాదంలో సుమారు లక్షరూపాయల మేరనష్టం సంభవించి ఉంటుందని డిప్యూటీరేంజ్ ఆఫీసర్‌ప్రసాద్ పేర్కొన్నారు.

## మండలంలో కేంద్ర బృందం పర్యటన

**బిట్రగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** బోగోలు మండలంలోని జక్కేపల్లిగూడూరు, ఎస్‌జివి కండ్రిక గ్రామ పంచాయతీలలో బుధవారం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలు తీరుపై జాతీయ స్థాయి మూల్యాంకన బృందం పర్యటించి పరిశీలించింది. ఆయా గ్రామాలలో అమలవుతున్న ఉపాధి హామీ పథకం, రైతు భరోసా, జలజీవన్‌మిషన్, పెన్షన్లు, ఐసిడిఎస్ మాతృ వందన పథకం, స్వయం సహాయక సంఘాలకు ఎన్‌ఆర్‌ఎల్‌యం ద్వారా జీవనోపాధుల కల్పన, నూరు శాతం కోవిడ్ టీకాలపై మూల్యాంకన నిర్వహించి లబ్ధిదారులకు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి మూల్యాంకన కమిటీ ప్రిన్సిపల్ కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాస్, కోఆర్డినేటర్ కిరణ్, డిఆర్‌డిఎ పిడి సాంబశివారెడ్డి, డ్వామా ఎపిడి నిర్మలాదేవి, ఎంపిడివో గోవిందరావు, ఇవోపిఆర్‌డి శ్రీదేవి, ఎపిడి మృదుల తదితర అధికారులు పాల్గొన్నారు.

## పదిపై ప్రత్యేక దృష్టి.. టీచర్లదే బాధ్యత



**కోవూరు,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** విద్యార్థి జీవితంలో కీలకమైన పదవ తరగతిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని, దీనికి సంబంధించి టీచర్లు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని విద్యాశాఖ ఆర్‌జేడీ సుబ్బారావు అభిప్రాయం వ్యక్తం చేశారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఆయన జరుగుతున్న పరీక్షల విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు పురోగమి అనే నూతన కార్యక్రమాన్ని జనవరి 23న ప్రవేశపెట్టడం జరిగిందని, ఇది 63 రోజులు జరుగుతుందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి క్రమం తప్పకుండా విద్యార్థిని బడికి పంపించడమే కాకుండా ఇంటి దగ్గర కూడా చదువుకునేలా సహకరించాలని వారికి తెలియజేయాలన్నారు. అదేవిధంగా ఇటీవల ప్రభుత్వం జిల్లాలో 23,110 ట్యాబ్‌లను 8వ తరగతి చదివే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందజేయడం జరిగిందన్నారు. వాటికి సంబంధించి ప్రతి రోజు విద్యార్థి, టీచర్ కనీసం గంటసేపు ట్యాబ్‌ను వినియోగించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ ట్యాబ్‌లో ఆన్‌లైన్ ప్రక్రియ ఇప్పటివరకు 75 శాతం పూర్తయిందన్నారు. 8వ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి ట్యాబ్‌పై హోం వర్క్ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. దీనివలన విద్యార్థిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్ర, ఉపాధ్యాయులు ఉన్నారు.

## సమస్యల వలయంలో ముసునూరు ప్రాంత ప్రజలు చేతులెత్తేసిన ఎమ్మెల్యే, అధికారులు



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 15వ వార్డు ముసునూరు ప్రాంత ప్రజలు సమస్యల వలయంలో చిక్కుకొని నానా యాతనలు పడుతున్నా కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం మాలేపాటి ఇంటింటికి టిడిపి కరపత్రం అందజేసి ప్రచారాన్ని చేపట్టారు. ఈ వార్డులో ఆయన వినూత్నంగా ప్రచారం చేపట్టి అందరిని ఆకర్షించారు. చిన్నారులకు చాక్లెట్లు పంచుతూ, టీ తాగుతూ, ఫ్రైడ్ రైస్ తయారు చేస్తూ అంగళ్ళ దగ్గర హల్‌చల్ చేస్తూ సమస్యలపై దృష్టి సారించారు. 15వ వార్డు ప్రజలు సమస్యల్ని మాలేపాటి దృష్టికి తీసుకొచ్చారు. వార్డులోని బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ నేనున్నానంటూ ధైర్యం ఇచ్చారు. అనంతరం మాట్లాడారు. ముసునూరు అరుంధతీయవాడలో ప్రతి అభివృద్ధి టిడిపి హయాంలోనే జరిగిందన్నారు. రోడ్లు, కాలువలు, లైట్లు తెలుగుదేశ ప్రభుత్వంలో వేయడం జరిగిందన్నారు. అయితే వైసిపి జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా కావలి ఎమ్మెల్యే అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. రోడ్లు అస్తవ్యస్తంగా మారాయన్నారు. ఇసుక గ్రావెల్, అక్రమ లేఅవుట్లు వేసి దోచుకోవడమే సరిపోయిందన్నారు. ఈ రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ రావాలని కోరారు. దోమలు ఎక్కువుగా వున్నాయన్నారు. భరించలేకపోతున్నామని ప్రజలు వాపోయారన్నారు. ఒక్క దోమ కుడితే అరగంట సేపు జిల పోవడంలేదని వాపోయారన్నారు. ఈ వార్డులో దోమల నిర్మూలనకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టకపోతే ఈ వార్డు ప్రజలతో మున్సిపల్ కార్యాలయాన్ని నిర్బంధిస్తామని మాలేపాటి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. గతంలో జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్రలో ఇచ్చిన హామీలను, ముద్దులను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా గుద్దులు గుద్దుతున్నాడని దుయ్యబట్టారు. 72 సంవత్సరాల వయసులో కూడా రాష్ట్ర భవిష్యత్ కోసం పగలు, రేయి అనకుండా శ్రమిస్తున్న నారా చంద్రబాబునాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని మాలేపాటి పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి వైసిపి అరాచకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, షేక్ మస్తాన్, దావులూరి దేవకుమార్ మాదిగ, పల్లపు పద్మ, పల్లపు నారాయణ, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల "జాతీయ ఓటు హక్కు దినోత్సవం"



**కొడవలూరు ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల నందు బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ పర్యవేక్షణలో జాతీయ ఓటు హక్కు దినోత్సవం జరిగినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి. కుమార్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిస్సిపల్ కుమార్‌బాబు విద్యార్థులనుద్దేశించి యువత భారతదేశ భవిష్యత్‌కు వెన్నుముక కనుక ఓటుహక్కును నిజీయితీగా ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ఛైర్మన్ డాక్టర్ పెనుబల్లి బాబునాయుడు, డైరెక్టర్ పెనుబల్లి కృష్ణచైతన్య ఇటువంటి కార్యక్రమాలు జరపడంవలన విద్యార్థులు తమ ఓటుహక్కును నిజాతీగా ఉపయోగించుకోవడంతోపాటు, సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్ హెచ్ఓడి డాక్టర్ పిఎస్ఆర్‌కె ప్రసాద్, అధ్యాపకులు గీతా, వెంకటేశ్వర్లు, మౌసినా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు ఉపాధి అవకాశాలు మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ

**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** విద్యతో పాటు ఉపాధి అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తున్నామని శ్రీ సాయి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ తెలిపారు. కావలి పట్టణంలోని కోఆపరేటివ్ కాలనీలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో బుధవారం హెచ్‌సిఎల్ కంపెనీ క్యాంపస్ సెలక్షన్స్ జరిగాయి. ఈ సందర్భంగా నగళ్ల మాట్లాడారు. ఈ ప్రాంగణ ఎంపికలలో కళాశాల పూర్వ, ప్రస్తుత విద్యార్థులు 150 మంది పాల్గొన్నారన్నారు. హెచ్‌సిఎల్ కంపెనీ నిర్వహించిన సెలక్షన్స్‌లో 40 మంది విద్యార్థులు వ్యక్తిగత మౌఖిక పరీక్షకు ఎంపికయ్యారన్నారు. వారిలో ఉత్తమ ప్రతిభ కనపర్చిన 12 మంది విద్యార్థి, విద్యార్థులను ఎంపిక చేయడం సంతోషంగా వుందన్నారు. వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిఎల్ కంపెనీ ప్రతినిధి బితిన్‌కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ బీబావలి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యకు దూరం చేస్తూ తీసుకున్న జీవో రద్దు చేయండి



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** బుధవారం నెల్లూరు వీఆర్‌సి సెంటర్ నందు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల వారిని విదేశీ విద్యకు దూరం చేస్తూ తీసుకున్న జీవోపై ఆగ్రహిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న వివక్షను నిరసిస్తూ నగర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు, నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టర్ ఆఫీస్ నందు, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు విదేశీ విద్యకు సంబంధించిన వినతిపత్రాన్ని ఏవో షఫి మాలిక్‌కు అందజేయడం జరిగింది.

## రాపూరు నూతన తహశీల్దార్‌గా వై.సుభాషిణి

**రాపూరు, ఫిబ్రవరి 08ప్రభాతవార్త:** రాపూరు మండల నూతన తహశీల్దార్‌గా వై.సుభాషిణి నియమితులైనారు. ప్రసుత్తం రాపూరులో వున్న తహశీల్దార్ శ్యాంసుందర్ రాజును బదీలలో బాగాంగా సీతారామపూరంకు బదిలీ చేశారు. ఆయన స్థానంలో వెంకటాచలంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న వై.సుభాషిణీని అడహక్ తహశీల్దార్‌గా రాపూరుకు బదిలీ చేశారు. ఈ మేరకు ఆమె గురువారం రాపూరులో తహశీల్దార్‌గా భాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలిసింది.

## ఈ నెల 12న డాక్టర్ బోలిగర్ల మస్తాన్ యాదవ్ రాపూరులో వైద్యశిభిరం

**రాపూరు, ఫిభ్రవరి 08 ప్రభాతవార్త** :వెంకటగిరి నియోజకవర్గ తెలుగుధేశం పార్టీ బిసి నాయకుడు డాక్టర్ బోలిగర్ల మస్తాన్ యాదవ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఈ నెల 12వ తేది ఆదివారం రాపూరులో మెగా ఉచిత వైద్యశిభరం నిర్వహించనున్నట్లు డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలిపారు. రాపూరులోనిసి.వి.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న ఈ వైద్యశిభిరంలో కీళ్ల నోప్పులు, నడుము మరియు మెడ నోప్పులు, ఇతర నోప్పులు,కీడ్నీలో రాళ్ళు, గాల్‌బ్లాడర్‌లో రాళ్ళు, గైనిక్ సమస్యలు, బీపి,షుగర్, గుండె సంబందిత వ్యాధులు, ఊపరితిత్తుల సమస్యలు, దంత సమస్యలు,నరాల సమస్యలు, క్యాన్సర్ సంబందిత వ్యాదులకు సంబందించి నిపుణులైన వైద్యులచే పరిక్షలను నిర్వహించడంతో పాటు, రోగులకుఉచితంగా మందుల పంపిణీతో పాటు, మద్యాహ్న భోజనం సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, మండలంలోని రోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యం - ఎమ్మెల్యే



**మర్రిపాడు, ఫిబ్రవరి8ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యమని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్రిపాడు మండలం బూదవాడ సచివాలయం పరిధిలోని కృష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుట గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిని స్థానిక నాయకులు , ప్రజా ప్రతినిధులు గజమాలతో , బాణాసంచా పేలుళ్ళతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామంలో తాగునీటి వాటర్‌ప్లాంట్‌ను ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్టప్రాంతమైన మర్రిపాడు మండలంలో తాగునీటి సమస్య నివారణకు ఇలాంటి వాటర్‌ప్లాంట్లు ఉపయోగకరమన్నారు. ఈ ప్లాంట్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈవాటర్‌ప్లాంట్లో మినరల్‌వాటర్ అందుతుందన్నారు. అనంతరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను చేపడుతున్నారని, అందులో భాగంగా సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ అద్భుతంగా పనిచేస్తుందన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాజకీయాలకు అతీతంగా కుల, మతాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. దళారి వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు జమ అవుతుందన్నారు. ప్రస్తుతం రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని, ఈసమస్యలన్నింటిని ఆరునెలల్లో పూర్తిచేస్తామన్నారు. ముఖ్యమంత్రి అగ్రిమెంట్లు, చుక్కల భూముల కోసం ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశారని, జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశాలు నిర్వహించి భూసమస్యలను పరిష్కరిస్తామన్నారు .బ్రిటీష్‌కాలంలో జరిగిన 5సర్వేను ఇప్పుడు రీసర్వే చేస్తున్నామని, దీనివలన భూసమస్యలన్ని పరిష్కారమవుతాయన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఆరునెలల్లో సమస్యలన్నింటిని పరిష్కరిస్తామన్నారు. గడపగడపకు వచ్చిన సమస్యలన్నింటిని గుర్తించి ప్రతి రెండు నెలలకొకసారి సచివాలయంలో రివ్యూ మీటింగ్‌పెట్టి సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

## ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన తో రాష్ట్రంలో ఎన్ని రహదారులనిర్మాణం చేపట్టారు



**నెల్లూరు,ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య:** రాష్ట్రంలో ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన పథకంలో భాగంగా ఎన్ని రహదారుల నిర్మాణాలను చేపట్టారో తెలియజేయ్యాలని పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి మాట్లాడుతు ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన క్రింద ఫేజ్-3 క్రింద 3285 కిలోమీటర్ల లక్ష్యాన్ని కేటాయించటం జరిగిందన్నారు. ఇందుకుగాను 2314.38 కిలోమీటర్ల మేర 299 రోడ్డు పనులను మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం2022 వరకు 119 రోడ్లను , 1155 కిలోమీటర్ల మేర పూర్తిచేయటం జరిగిందన్నారు. అలాగే ఈనెల 2వ తేదీ లోపు 192 రోడ్లు, 1490 కిలోమీటర్ల రోడ్డు పూర్తిచేయటం జరిగిందని స్పష్టంచేశారు.

# మహిళా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం



**రాపూరు, ఫిబ్రవరి 08 ప్రభాతవార్త:** మహిళా అభివృద్దే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని మహిళా శక్తి ఎపి ఆధ్యక్షురాలు విజయమ్మ తెలిపారు. బుదవారం మహిళా శక్తి తోలి సమావేశం రాపూరులో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు అవసరమైన చదువు, ఉద్యోగం, ఆరోగ్యం, ఉపాధి భద్రత, సమాన హక్కులు, అర్థిక, రాజకీయాలలో భాగస్వామ్యం, సత్వర న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను మహిళకు ఆందేలా చూడటం, ఈక్రమంలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించే దిశగా సంస్థ చోరవ చూపుతుందని తెలిపారు. మహిళా హక్కులు కోసం ఒక సంస్థను ఏర్పాటు చేసిన వారిని మార్పు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ సంస్థ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు లక్ష్మీ ప్రసన్న, ప్రభావతి, నరసమ్మ, కిరణ్మయి, స్వాతి, గజలక్ష్మీ, నాగమణి,మాధవి, లక్ష్మమ్మ, పలువురు మహిళలు పాల్గోన్నారు.

# ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సిఐ గిరిబాబు



ఉదయగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త నియోజకవర్గమైన ఉదయగిరి లోని బస్టాండ్ సెంటర్‌లో ఉదయగిరి సర్కిల్ ఇనస్పెక్టర్ వి.గిరిబాబు విజివల్ పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి రోజు ఉదయం ఒక్క గంట సాయింత్రం 2 గంటలు ప్రధాన కూడళ్లలో విజివల్ పోలీస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ట్రాఫిక్ నియంత్రణ, చిరుదుకాణదారుల క్రమబద్దీకరణ లాంటివి చేస్తు వాహనాలను ఎప్పటికప్పుడు తనీఖి చేస్తుంటామని అన్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల ఉన్న దుకాణాదారులను పిలిచి వారి దుకాణాల ముందు బైకులు పార్కింగ్ చేయకూడదని పార్కింగ్‌కి కేటాయించిన స్థలంలోనే వాహనాలు పార్కింగ్ చేయాలని సూచించారు. కొంతమంది విద్యార్దులు ఆయన వద్దకు రాగా ఆయన వారితో కొద్దిసేపు ముచ్చటించారు. ఈకార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్‌సిబ్బంది పాల్గోన్నారు.

# విప్లవవీరుల స్ఫూర్తితో లౌకిక దేశాన్ని కాపాడుకుందాం

**నెల్లూరు,ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య:** దేశ స్వాతంత్రం కోసం నాటి బ్రిటీష్ పాలకులను తరిమి కొట్టిన విప్లవవీరుల స్ఫూర్తితో ప్రస్తుత లౌకికవాద భారత్‌ను కాపాడుకోవాలని పిడిఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని స్థానిక అనితాహాలులో జరిగిన పిడిఎస్‌యూ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ లౌకిక సభ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. భిన్నత్వంలో ఏకత్వం కల దేశంలో వివిధ మతాలు, కులాల ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారన్నారు. వీరి జీవిత విధానాన్ని రాజ్యాంగస్ఫూర్తికి వ్యతిరేఖంగా బిజేపీ విఘాతం కలిగిస్తుందన్నారు. దేశంలో ఒకే మతం, ఒకే కులం , దేశంలో జీవించాలంటే హిందువుగానే ఉండాలంటూ ఆర్ఎస్ఎస్ ప్రకటించటం సిగ్గుచేటన్నారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యను కసాయికరణ చేస్తుందని మండిపడ్డారు. కార్పొరేటీకరణను సమర్ధిస్తూ లాభాల బాటలో ఉన్న ప్రభత్వరంగ సంస్థలను అమ్ముకోవటమ ధ్యేయంగా బిజేపీ పాలన సాగిస్తుందన్నారు. 2023-24 బడ్జెట్‌లో కేవలం 0.38శాతం మాత్రమే విద్యకు కేటాయింపులు చేశారని ఆవేద వ్యక్తంచేశారు. పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎల్.రాజశేఖర్ మాట్లాడుతు కేంద్రంబాటలోనే రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో కొద్దిమేర నగదుజమ చేసి ఇదే విద్యాభివృద్ధని ప్రజలు మెసగిస్తున్నారని ఆరోపించారు. 25వేల టీచర్ పోస్టులను భరీ చేయకుండా మీనమేషాలు లెకిస్తున్నారని దుయ్యబట్టారు. జీఓ నెంబర్ 77ద్వారా పీజీ విద్యార్ధులు




ఫీజు రీఎంబర్ మెంట్ ను రుద్దచేయటం ద్వారా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్ధులు ఉన్నత విద్యకు దూరమైయ్యారన్నారు. విద్యారంగ సమస్యల సాధనకోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్, షారూక్,ఆశీర్వాదం, విష్ణు,రాంజీ, సాయిదేవ్,

# దివ్యాంగులకి ట్రైసైకళ్లు పంపిణీ



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 8, ప్రభాతవార్త** కందుకూరు శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి అపరిమిత సేవాకార్యక్రమాలు పలువురికి ఆదర్శమని స్థానిక ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ భారతిలు అన్నారు. అట్టడుగు వర్గాల నుంచి అత్యున్నత వర్గాల వరకు వారికి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ఆయనకు ఎవరూ సాటి రారని వారన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో ప్రాంగణంలో ఇన్‌చార్జి ఎంపీడీవో శేషుబాబు ఆధ్వర్యంలో ముగ్గురు దివ్యాంగులకు బుధవారం ఎంపీపీ జెడ్పీటీసీ చేతుల మీదుగా ట్రైసైకళ్లను అందచేశారు. అంకభూపాలపురంనివాసి మంగి రమేష్, వలేటివారిపాలెంకు చెందిన చదలవాడ లాజరు, అమ్మపాలెంకు చెందిన కూచిపూడి బుజ్జమ్మ అనువారలకు ఈ సైకళ్లను పంపిణీచేశారు. వీటిని ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి సమకూర్చడం గమనార్హం. ఈ కార్యక్రమంలో శేషుబాబుతోపాటు వైసీపీ మండల నాయకులు అనుమోలు వెంకటేశ్వర్లు, అమ్మపాలెం సర్పంచ్ ఓబులకొండయ్యతోపాటు పలువురు పాల్గొన్నారు.

## 22 మంది పిల్లలను సంరక్షించడం గొప్ప విశేషం

**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** 22 మంది పిల్లలను సంరక్షించడం గొప్ప విశేషమని కావలి ఐయంఎ కార్యదర్శి చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పి.శ్రీధర్ తెలిపారు. కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో పేద పిల్లల సమక్షంలో బుధవారం డాక్టర్ శ్రీధర్, డాక్టర్ జాన్సీ దంపతుల కుమారుడు జనిత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌ను కట్ చేసి అందరికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాతలు 22 మంది పేద పిల్లల సంరక్షణ బాధ్యతని తీసుకోవడం ఎంతైనా అభినందనీయమన్నారు. తన కుమారుడు జన్మదిన వేడుకలు పేద పిల్లల మధ్య జరుపుకోవడం తనకెంతో ఆనందంగా వుందన్నారు. ఈ సందర్భంగా తండ్రి లేని మైషా అనే అమ్మాయిని సంరక్షించి చదివించడం తన బాధ్యతగా చేపట్టడం జరిగిందన్నారు. అలాగే కానూళ్ళ రమాదేవి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ కె.ఆనంద్, డాక్టర్ టి.మాధవిలతలు ఇద్దరు ఆడపిల్లల సంరక్షణ బాధ్యత తీసుకోవడం సంతోషంగా వుందన్నారు. ఈ సంస్థ గౌరవాధ్యక్షులు యం.అజిత్‌బాబు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, బ్యూటీషియన్ కోర్స్ ట్రైనర్ భారతి,



## ప్రభుత్వ ఉద్యోగులు,నిరుద్యోగుల సమస్యలకోసం కృషి చేస్తా



**బుచ్చి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం పలు పాఠశాలలో బిజెపి తూర్పు రాలయసీమ పట్టభద్రుల అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు టిడిపి,వైసిపి హయాంలో పట్టుభద్రులకు ఒరిగింది ఏమిలేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులకు,నిరుదో ్యగులకు ఈరెండు ప్రభుత్వాలు చేసింది ఏమిలేదని విమర్శించారు. మొదటి ప్రాధాన్య ఓటు వేసి తనను గెలిపిస్తే నిరుద్యోగులు,ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారించేందుకు కృషి చేస్తానని అన్నారు.బాబు వస్తే జాబ్ వస్తుందని చెప్పి అధికాంలోకి వచ్చిన చంద్రబాబు నిరుద్యోగులపైన కేసు పెట్టారని అన్నారు.ఇక జగన్ మోహన్‌రెడ్డి అదిచేస్తేను,ఇది చేస్తానని చెప్పి చేసింది ఏమిలేదని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ంలో అధికారంలోకి వచ్చిన ఏ ప్రభుత్వం ఉపాధ్యాయులు,నిరుద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించిన పాపన పోలేదని అన్నారు.ఒక్కసారి బిజెపికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మారం విజయలక్ష్మీ,జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం విజయ్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి బి.శ్రీనివాసులు,రాఘవేంద్ర,టౌన్ అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు, కాసా శ్రీనివాసులు ,చేవూరు వినయ్‌నారాయణ,గంజం పెంచల ప్రసాద్ ,నల్లు కామేశ్వరమ్మ,పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కరెన్సీనోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలి



**బిట్రగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోను ముద్రించాలని డాక్టర్ జె.పరుశురాం డిమాండ్ చేశారు. ప్రజాపోరు యాత్రలో భాగంగా విశాఖపట్నం నుండి ప్రారంభమైన యాత్ర బుధవారం బోగోలుకు చేరుకుంది. ఈ సందర్భంగా బోగోలులోని డాక్టర్ బి.ఆర్.అంబ్కేదర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రథయాత్ర బాధ్యులు పరుశురాం మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బాబా సాహెబ్ అంబేద్కర్‌ను కరెన్సీ నోట్లలో ముద్రించేలా పార్లమెంటులో చట్టం తేవాలని ఆయన డిమాండ్ చేశారు. తాను ఈ యాత్ర ప్రారంభించిన నాటి నుంచి 8 మంది ఎంపిలు పార్లమెంటులో మాట్లాడారని మిగిలిన వారు కూడా మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, రథయాత్ర బాధ్యులు పిడుగు ఆశీర్వాదం, లేలందర్, జైభీమ్ సేవాదళ్ అధ్యక్షులు బత్తుల రవిచంద్ర, ఎస్.కె.నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ మహిళకు ఆశ్రయం ఇచ్చిన భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీలో బుధవారం తిరుపతి జిల్లా గూడూరు సమీపంలో మతిస్థిమితం లేక 8 నెలల గర్భంతో వున్న అనాధ మహిళను గూడూరు ఐసిడిఎస్ సిడిపివో షంషాద్‌బేగం నెల్లూరు సఖీ సిబ్బంది ద్వారా సమాచారం తెలుసుకుని తమకు అప్పగించినట్లు ఈ సొసైటీ డైరెక్టర్ కె.సింహాద్రిరావు దంపతులు తెలియజేశారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించి సంరక్షించే బాధ్యతను తమకు అప్పగించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గోలి.శ్రీనివాసులు సంతాప సభ

**నెల్లూరు ఫిబ్రవరి 8, ప్రభాతవార్త-వైద్యం:** జిల్లా లెప్రసీ విభాగంలో గత 25 ఏళ్ళుగా మేల్ నర్సింగు ఆర్డలీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న గోలి.శ్రీనివాసులు సంతాప సభను నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్దాసుపత్రిలో చర్మ వ్యాధి నిపుణులు డాక్టర్ శ్రీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ విభాగాధిపతి డాక్టర్ కనకాద్రి మాట్లాడుతూ ఎంతో బాధ్యతాయుతం, సమయ పాలన పాలన పాటిస్తూ, నిజాయితీగా విధేయతగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి రోగుల, అధికారులు, సహచర ఉద్యోగుల మన్ననలు అందుకున్న వ్యక్తి శ్రీనివాసులన్నారు. వారి అకాల మరణానికి చింతిస్తున్నామన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజమ్మ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉష, ఫిజియోథెరపిస్ట్ నారాయణ, యునైటెడ్ మెడికల్, హెల్త్ యూనియన్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కమ్మటి.శ్రీనివాసులు, షేక్.సందాని భాష, హెల్త్ సూపర్‌వైజర్ మస్తానయ్య, రమేష్, రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెసిబిని పట్టుకున్నారు వదిలేశారు

**సీతారామపురం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**సీతారామపురం మండల పరిధిలోని వూర చెరువులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెరువు మట్టిని తరలిస్తు పట్టుబడిన జెసిబి,4 ట్రాక్టర్లను స్దానిక తహసిల్దారు కార్యాలయంలో ఉంచిన విషయం విదితమే.అయితే రాత్రికి రాత్రే జెసిబి మాయమౌడం స్దానికంగా విమర్శలకు దారితీసింది.జెసిబిని,ట్రాక్టర్లను పట్టుకున్న అధికారులు రాత్రికిరాత్రే వదలివేయడంలో ఆంతర ్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తహసిల్దారుకి విలేకర్ల పోన్ చేసి వివరణ అడగగా ఆమె కనీసం సమాచారం కూడా ఇవ్వలేదు. అధికారులు నేతలకు భయపడ్డారా! లేక వ్యాపారస్తులకు అమ్ముడుపోయారాని మండలంలో సర్వత్రా చర్చిన్యాయంశాంగా ఉంది. కనీసం పోలీస్‌స్టేషన్‌కూడా సమాచారం ఇవ్వకుండా పట్టుకున వాహనాలను వదలివేయడం పలు రకాల అనుమానాలకు తావిస్తోంది. ఆత్మకూరు ఆర్‌డిఒ ఈవిషయంపై విచారణ జరిపి వాస్తవాలు వెలుగులోకి తీయాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు.

## మెట్టుకూరు ధనుంజయరెడ్డిని నియమించడం అభినందనీయం

**సీతారామపురం ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గం వైఎస్‌ఆర్‌సిపి పరిశీలకుడుగా మెట్టుకూరు ధనుంజయరెడ్డిని అధిష్టానం నియమించడం ఎంతో శుభపరిణామమని సీతారామపురం వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీతారామపురం ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో బుధవారం మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడుతు ఎంఎల్‌ఏ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పార్టీ పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఆద్వర్యంలో ఉదయగిరి నియోజకవర ్గంలో వైఎస్‌ఆర్‌సిపి పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే ఉదయగిరి దుర్గం ఘటిక సిద్దేశ్వరం ప్రాంతాలను పర్యాటక ప్రదేశాల జాబితాలో చేర్చి కోట్లాది రూపాయాలు నిధులు కేటాయించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే మేకపాటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ బాలినేని మాదయ్య, మాజీ మండల ఉపాధ్యాక్షులు రామిశెట్టి తిరపతయ్య, దేవమ్మ చెరువు ఉపసర్పంచ్ లకిడి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటి ఆరోగ్యం కుదటపడాలని ప్రార్ధనలు



**ఉదయగిరి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి హఠాత్తుగా గుండెపోటు రావడంతో ఆయనను నెల్లూరులోని ఒక ప్రవేటు వైద్యశాలకు తరలించడం జరిగింది.ఎమ్మెల్యే మేకపాటికి గుండెలో రెండు వాల్స్ మూసుకొని పోయినట్లు వైద్యులు గుర్తించారు.ఆయనకు మెరుగైన చికిత్స కోసం చెన్నైకి తరలించినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు,నాయకులు ప్రజలు తమ ప్రియతమ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి క్షేమంగా తిరిగిరావాలని ఆలయాలలో పూజలు నిర్వహించారు.నాలుగు సార్లు ఉదయగిరి ఎమ్మెల్యేగా గెలిచిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ప్రజల ఆశీస్సు లు ఉన్నంత వారకు ఆయనకు ఏమి కాదని ఆరోగ్యంగా తిరిగి వస్తారని వైసిపి శ్రేణులు తెలిపారు.ఆయన వెంట ఉదయగిరి నియోజకవర్గ నాయకులు,ప్రజాప్రతినిధులు,ఆయనను చూసేందుకు పెద్ద వైద్యశాలకు తరలివెళ్లారు.

## కావలి డిఎస్పీ వెంకట రమణను కలిసిన మాజీ ఎమ్మెల్యే వంటేరు



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** కావలి మాజీ ఎమ్మెల్యే, వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు వంటేరు వేణుగోపాలరెడ్డి బుధవారం కావలి డిఎస్పీ వెంకట రమణను కలిసి పూలబొకె అందజేశారు. డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీని కలిసి వంటేరు కొంతసమయం పాటు ముచ్చటించారు. ఇద్దరు ఆప్యాయతగా మాట్లాడుకున్నారు.

## 'చల్లా' వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే



**వింజమూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుచెరువుకు చెందిన చల్లా వెంకట్రామయ్య - ప్రభావతిల కుమార్తె శిల్ప వివాహానికి బుధవారం ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన వధువు శిల ్పను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసులు, శ్రీకుర్తి రవీంద్రబాబు, గూడా నరసారెడ్డి, జి.మల్లిఖార్జున, జి.చెంచలబాబు, వధువు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అనాధ మహిళకు ఆశ్రయం ఇచ్చిన భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ




**బిట్రగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** బోగోలు మం దలం ముం గమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీలో బుధవారం తిరుపతి జిల్లా గూడూరు సమీపంలో మతిస్థిమితం లేక 8 నెలల గర్భంతో వున్న అనాధ మహిళను గూడూరు ఐసిడిఎస్ సిడిపివో షంషాద్‌బేగం నెల్లూరు సఖీ సిబ్బంది ద్వారా సమాచారం తెలుసుకుని తమకు అప్పగిం చినట్లు ఈ సొసైటీ డైరెక్టర్ కె.సింహాద్రిరావు దంపతులు తెలియజేశారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించి సంరక్షించే బాధ్యతను తమకు అప్పగించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మేకపాటికి గుండెపోటు,, కార్యకర్తల్లో ఆందోళన.

**కలిగిరి,పిబ్రవరి08, ప్రభాతవార్త;** ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి గుండెపోటు రావడంతో నెల్లూరు తరలించారు. ఎంతో చలాకీగా అందరిలో కలిసి పోయి కుల మత తారతమ్యం లేకుంగా అందరినీ దగ్గరకు తీసుకొని ఎంతో ఆప్యాయంగా మాట్లాడే శేఖర్‌రెడ్డికి గుండెపోటు రావడం ఆవిషయం ప్రచార మాద్యమాల ద్వారా ప్రజలకు తెలియడంతో ఒక్కసారిగా ఆచ్చర్య పోవడం, ఆందోళన చెందడం వారి వంతైంది. మంచి మనిషి మేకపాటి ఆరోగ్యంగా ఉండాలని తొందరగా కోలుకోని ఆసుపత్రినుండి బయటకు రావాలని వైసిపి కార్యకర్తలేకాకుంగా మేకపాటి అభిమానులు ప్రార్ధనలు చేస్తున్నారు.

## పేదలను నమ్మించి మోసగించిన నగర ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పాలి



నెల్లూరు,ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య నెలూరు నగరం పరధిలోని శివారు ప్రాంతాల్లో నివాసముంటున్న పేదలకు వారు నివాస స్థలాలోనే పట్టాలు ఇపి ్పంచి ఆదుకుంటామని ఎన్నికల ప్రచారం చేసి గెలుపొందిన తరువాత ఆఊసే ఎత్తకుండా పేదలను మోసగించిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్‌కు నగర ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పిలుపునిచ్చారు. ఆపార్టీని బలోపేతం చేయటంలో భాగంగా ఆయన చేపట్టిన పాదయాత్ర బుధవారం నగంలోని స్దానిక 54వ డివిజన్ లో కార్యకర్తలు అమర్, పాజహాన్‌ల ఇంటివద్దనుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 9 సంవత్సరాలు ఎమ్మెల్యేగా, 3 సంవత్సరలు మంత్రిగా ఉన్నా అనిల్‌కుమార్ యాదవ్ నగరానికి చేసిన అభి వృద్ధి శూన్యమన్నారు.స్దానిక సమస్యల పరిష్కారం కోసం కార్పోరేటర్ల వద్దకు వెల్లిన ప్రజలకు నిరాశే మిగులు తుందన్నారు. ఎమ్మెల్యేలు,స్దానిక నాయకుల సంగతి అలా ఉంటే మరో పక్క రాష్ట ంలో వైకాపా ప్రభు త్వంలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. అన్నీ వర్గాల ప్రజలు, నానా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. విద్య,వైద్యం, ప్రజా రవాణా, ప్రజా పంపిణీ వ్యవస్థ, రిజిస్ట్రేషన్ చార్జీలు, ఇంటిపన్నులు, ఇలా శాఖలను నిర్వీర్యం చేసి ప్రజల జీవినాన్ని అన్నీ విదాల వైకాపా నాశనం చేసిందని మండిపడ్డారు. దీనిని నివారించేందకు వైకాపాకు ముక్కుతాడు వేసే సత్తా తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు మా త్రమే ఉందని రానున్న ఎన్నికల్లో తమకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు.అనంతరం పార్టీ ప్రత్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమర్, షాజహాన్, అలేఖ్, ప్రశాంత్‌గౌడ్, నవీద్, కంధర్,ప్రసన్న, నాయబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసి అవకాశం కల్పిస్తే ఉపాధ్యాయ, అధ్యాపకుల పక్షాన నిలబడతాం వివిధ పాఠశాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**కావలి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** ఓటు వేసి గెలిపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపకుల పక్షాన నిలబడి పోరాడతామని ఎమ్మెల్సీ అభ్యర్థులు తెలిపారు. బుధవారం కావలి పట్టణంలోని పలు పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కుట్టుబోయిన బ్రహ్మానందం, భారతీయ జనతా పార్టీ తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిలు ప్రచారం చేశారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నిరుద్యోగులు, యువత సమస్యలపై శాసనమండలిలో గళమెత్తేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా అదనపు భారం మోపుతూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. అనేక యాప్‌లు ప్రవేశపెట్టి ఉపాధ్యాయుల్ని తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు వారం లోగా సిపిఎస్ రద్దు చేస్తామని పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారన్నారు. విద్యార్థి దశ నుండి ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. అందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు,బోర్డ్ ఆఫ్ ట్రేడ్ మెంబర్ కందుకూరి వెంకట సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పూనూరు మాధవిరెడ్డి, బిజెవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్‌నాయుడు, కేతిరెడ్డి విష్ణుతేజారెడ్డి, మాజీ అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, బిజెవైయం రాష్ట్ర సోషల్ మీడియా కోకన్వీనర్ వద్దే శ్రీనాథ్‌రెడ్డి, బిజెవైయం జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్, బిజెవైయం పట్టణ ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, పొన్నాతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాయిల పోలయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడు వాయిల పార్వతయ్య ఇటీవల మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏ కష్టం, ఏ అవసరం వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చి ధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, పార్టీ ముఖ్యనాయకులు చంచంగారి శ్రీనివాసులు, వాయిల శీనుబాబు, సోమయ్యగారి రమణ, పులి సుధాకర్, పులి రమేష్, కాటంగారి వెంకట రమణ, వెనామి తిరుపతి, మోర్ల సురేష్‌గౌడ్, కనకయ్య, మీసాల మల్లికార్జున, వినయ్, యాకోబు, పోతురాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## చేయి తడవందే ఆటో కదలదంతే!!



**కలిగిరి,పిబ్రవరి08, ప్రభాతవార్త;** లంచం లేని సమాజాన్ని చూడాలని ప్రభుత్వం పదేపదే చెబుతున్నా లంచంలేందే ఏపనీ జరగడంలేదు. చివరకు లంచాలుఇవ్వందే ఆటోకూడా కదలదంటున్నారు కలిగిరి చెక్‌పోష్టు శిబ్బంది. ప్రభుత్వం చెక్‌పోష్టులను ఒక మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసింది.ఏవైనా మత్తుపదార్దాలుకానీ, ఇతర తీసుకొని పోకూడని సామగ్రిని వాహనాలద్వారా తరలిపోతుంటే అలాంటి వాహనాలను ఆపి అందులో ఏమి సరుకులు వెళ్తున్నాయో చెక్‌పోష్టు అధికారులు చూడాలి.రికార్డులు సరిగాలేని వాహనాలకు తనిఖీలుచేసి వాటిపై కేసులు రాయాలి. అక్రమ సరుకులు తరలించే వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేయాలి.కానీ ఇక్కడ అలాంటివేమి జరగడం లేదు. పగలు రాత్రి తేడాలేకుండా వసూలు చేయడమే ఉద్యోంగా పెట్టుకుంటున్నారని వహన దారులు ఆరోపిస్తున్నారు. రైతులు సైతై దాన్యం తీసుకుళ్తున్నా చేయి తడపందే బండి కదలంలున్నారని అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని చేతులు తడపడం నియంత్రించాలని వాహన దారులు కోరుతున్నారు.

## బయోమెట్రిక్ హాజర్ తప్పనిసరి



**ఉదయగిరి ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలోని ఉదయగిరి గ్రామ పంచాయితీకి సంబంధించన వాలింటరీలతో ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు ఖచ్చితంగా బయోమెట్రిక్ హాజరు 100 శాతం ఉండాలని తెలిపారు.ఉపాధీహామికి సంబంధించిన ఉపాధీకూలీల డబ్బులు త్వరగా అందించాలని అందుకు వారి ఆధార్‌కార్డును జాబికార్డుకి సీడింగ్ చేయాలని సూచించారు. అందరు వాలింటరీలు మరియు సర్వేయర్లు సీడింగ్‌లో భూమి యొక్క సరిహద్దు గుర్తించడంలో అధికారులకు సహకరించాలని తెలిపారు. విధినిర్వహణ చేసే విషయంలో ఎవ్వరైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒతోపాటు ఎన్‌ఆర్‌జిఎస్ ఇసి శ్రీనివాసులు,మండల కో ఆర్డినేటర్ ఇమ్రాన్ ఉన్నారు.

## ఆదార్ అనుసందానంతోను ఉపాదిహామీ పేమెంట్లు.



**కలిగిరి,పిబ్రవరి08, ప్రభాతవార్త;** బ్యాంక్ అకౌంటుతోపాటు ఆదార్ అనుసందానమైతేనే ఉపాది హామీ పేమెంట్లు పడుతాయని మండల అబివృద్ధి అదికారి కళాదర్‌రావు తెలిపారు. బుదవారం కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో ఉపాది శిబ్బందితో అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా యంపిడి ఓమాట్లాడుతూ గ్రామాలలో ఉపాది పనులకు కూలీలసంఖ్య గణనీయంగా పెంచాలన్నారు.కూలీల సంఖ్య పెంచడమే కాకుండా పనికి రోజుకు రు.250లు తగ్గకూండా కూలి వచ్చేవిదంగా చూడాలన్నారు.ఈకార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ట్రస్ట్‌బోర్డులో నాయిబ్రాహ్మణలకు చోటు కల్పించడం అభినందనీయం



**బుచ్చి ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** దేవాదాయశాఖ పరిధిలోని ఆలయ ట్రస్టుబోర్డు సభ్యుల నియామకంలో నాయిబ్రాహ్మణులకు చోటు కల్పించడం ఒక చరిత్ర అని ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి నాయిబ్రాహ్మణులు రుణపడి వుంటారని మండల వైసిపి యువత అద్యక్షులు చిరమణ సురేష్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు గతంలో ఏ ప్రభుత్వం నాయిబ్రాహ్మణులకు సముచిత స్దానం కల్పించలేదని ఆయన చెప్పారు. ప్రజా సంకల్పయాత్రలో, ఎన్నికల ముందు బిసి గర్జనలో బిసిలకిచ్చిన హామిని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఆయనతోపాటు బిసిలకు అండగా నిలుస్తున్న కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి, మండల నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డికి, సూరా శ్రీనివాసులురెడ్డికి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డికి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రానికి అనుభవజ్ఞుడు కాదు ఆలోచనపరుడు ముఖ్యమంత్రిగా వుండాలి



**బిట్రగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** రాష్ట్రానికి అనుభవజ్ఞుదు కాదని ఆలోచనపరుడైన జగన్‌లాంటి ముఖ్యమంత్రిగా వుంటే అన్ని వర్గాల వారికి సంక్షేమంతో పాటు అభివృద్ధి ఫలాలు అందుతాయని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం సచివాలయ వాలంటీర్లు, బూత్ కన్వీనర్లు, గృహ సారధుల సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వయసు చిన్నదైనప్పటికీ వినూత్నమైన ఆలోచనలతో పాలనాసంస్కరణలు తీసుకొచ్చి అన్ని వర్గాల వారికి సంక్షేమం సమపాళ్లలో అందించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. నియోజకవర్గంలో తనకు రెండు సార్లు ఎమ్మెల్యేగా అవకాశం లభించినప్పటికీ తమ ప్రభుత్వంలో జువ్వలదిన్నె మినీ హార్బర్, రామయపట్నం పోర్టుతో పాటు పది అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఉపాధి అవకాశాలకు నాంది పలుకుతున్నామన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి పథకాలను లబ్దిదారులకు చేరవేయడం ఇటు ప్రభుత్వానికి, పార్టీకి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మంచిపేరు తీసుకొచ్చారన్నారు. వాలంటీర్ల కష్టానికి తగ్గట్టు వారి వేతనం కూడా పెంచాలనే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో వుందన్నారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగిన దాఖలాలు లేవన్నారు. ఈ సంస్కరణలు చూసి ఓర్వలేని టిడిపి నేతలు ప్రజల్లోకి వెళ్లకుండా బాదుడే..బాదుడు, ఇదేమి ఖర్మ అంటూ గ్రామ ఊరి వెలుపల కార్యక్రమాలు చేపట్టి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. అందరూ సమిష్టిగా పనిచేసి రాబోవు ఎన్నికలలో మరోమారు సియం జగన్మోహన్‌రెడ్డిని అధికారంలోకి వచ్చేలా అహర్నిశలు శ్రమించాలని ఆయన హితవు పలికారు. అంతకు ముందు గ్రామాల వారీగా నేతలు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, పార్టీ నేతలు టి.పెంచలయ్య, సుంకే మాల్యాద్రి, మేకల శ్రీనివాసులు, గందూరు శ్రీనివాసులు, జంపాని రాఘవులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సియం రిలీఫ్ ఫండ్ పంపిణీ...మండలంలోని ఎస్వీపాళెంకు చెందిన కృష్ణప్రసాద్ కరోనాతో కోటి రూపాయలు పైగా వైద్య చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయ నిధి సుమారు 43 లక్షల రూపాయలను ఎమ్మెల్యేప్రతాప్‌కుమార్‌రెడ్డి బాధితుడికి అందజేశారు.

## మైనింగ్‌ను అడ్డుకున్న దళితులు

**బిట్రగుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** బోగోలు పంచాయతీలోని గంగతిప్ప వద్ద మంగళవారం రాత్రి మేతపోరంబోకులో మైనింగ్ తీయడాన్ని దళితులు అడ్డుకున్నారు. గతంలో తమకు ఈ ప్రాంతంలో పట్టాలు ఇచ్చారని అడ్డుకోవడంతో జెసిబిలు తిరుగుముఖం పట్టాయి.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన సంస్థ కార్యదర్శి



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి8ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కె.కుమార్‌రాజా ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని పుస్తకాలను, పలు రికార్డులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ కార్యదర్శి మాట్లాడుతూ గ్రంథాలయం పన్ను బకాయిలను సంస్థ నిధులకు జమచేసే విధంగా కృషి చేయాలని గ్రంథభాండాగారి శ్రీనివాసరాజు కు సూచించారు. స్థానిక గ్రంథాలయం అభివృద్ధికి మండలంలోని ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలని ఆయన కోరారు.

## ఈ క్రాప్ నమోదుకు రైతులు సహకరించాలి



**కోవూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వ్యవసాయ సాగు చేసే ప్రతి రైతు తాము పండించిన పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవడం వలన వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయని, ఇందుకు వారు పూర్తిస్థాయిలో సహకరించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో బుధవారం రైతులకు యూరియా, పొటాష్, తదితర ఎరువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సీజన్‌కు సంబంధించి ప్రతి రైతుభరోసా కేంద్రంలో రైతులకు అవసరమైన యూరియా, పొటాష్, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను ఉంచడం జరిగిందన్నారు. ఎంఆర్‌పీ ధరకే రైతులకు వీటిని అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆర్‌బీకే పరిధిలోని రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ నెల 20వ తేది లోగా ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వీఏఏ చైతన్య, రైతులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో గీతాంజలి విద్యార్థుల ప్రతిభ



**కోవూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విజయవాడ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల మొదటి వారంలో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీల్లో విజయభేరి మోగించి తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. కళాశాల ఆవరణలో బుధవారం రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేబుల్ టెన్నిస్ విభాగంలో మనిదీప్, విఘ్నేష్ రన్నర్స్ కాగా.. ట్రిపుల్ జంప్ విభాగంలో కళాశాల విద్యార్థి లోకేష్ ప్రథమస్థానం, లాంగ్ జంప్‌లో తృతీయ స్థానం సాధించారన్నారు. విద్యార్థుల్లో అకడమిక్ సంబంధిత ఒత్తిడి తగ్గించి ఏకాగ్రతను పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. తమ కళాశాలలో విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సాహాన్ని అందించి వారి యొక్క బహుముఖ వికాసానికి తోడ్పడడంలో అగ్రస్థానంలో ఉన్నామన్నారు. డైరెక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గత సంవత్సరాలుగా యూనివర్సిటీ స్థాయిలో రాష్ట్రస్థాయిలో అనేక విజయాలు సాధించి కళాశాల గౌరవాన్ని పెంపొందిస్తున్నారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్, కోశాధికారి వై. విజయశంకర్‌రెడ్డి, కళాశాల డీన్ డాక్టర్ ఎన్. కుమార్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మహేంద్ర , ఫిజికల్ డైరెక్టర్ పి. అశోక్‌కుమార్‌లు పాల్గొని విజేతలను అభినందించారు.

## జీతాల చెల్లింపులు చట్టభద్రత చేయాల్సిందే



**కోవూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** : కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు-చెల్లింపులు-చట్టభద్రత అనే అంశంపై ప్రభుత్వ ఉద్యోగుల చర్చా వేదిక కార్యక్రమాన్ని ఏపీజీఈఏ కోవూరు తాలూకా అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన చేపట్టారు. ఏపీజీఈఏ రాష్ట్ర కార్యదర్శి జి. శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఉద్యోగుల పట్ల మన రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు,. సమయానికి జీతాలు అందక కొందరు ఉద్యోగులు అనేక సమస్యలు పడుతున్నారన్నారు. దీంతో పాటు దాచుకున్న జీపీఎఫ్ డబ్బులు సమయానికి అందక వివాహాలు, గృహ నిర్మాణాలు వంటి కార్యక్రమాలు కూడా వాయిదా వేసుకున్న సందర్భాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయన్నారు. ముఖ్యంగా తమ ఖాతాలో నుంచి తమకు తెలియకుండా డబ్బులు మాయమైన పరిస్థితులు జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాగే జరిగితే తమ డబ్బుకు రక్షణ ఎవరని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన జీతాలు చట్టభద్రత చేయాల్సిన అవసరం ఉందని ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె. సూర్యనారాయణ తీర్మానించిన ప్రతి అంశానికి పూర్తి మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా చర్చా వేదికలో పాల్గొన్న అనేక మంది యూనియన్ నాయకులు పేర్కొని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు వై. రమణారెడ్డి, కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి రామ్‌ప్రసాద్; వీఆర్వో అసోసియేషన్ నాయకులు అశోక్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి బ్రహ్మనాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కోవూరు తాలూకా సచివాలయ అధ్యక్షుడు మోహన్‌కృష్ణ, ఏపీజీఈఏ కార్యవర్గ సభ్యులు పీఆర్‌టీయూ, ఆపస్ నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేదురుమల్లిని సత్కరించిన చంద్రశేఖర్‌రెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య** వైసీపి నాయకులు, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని అదేపార్టీకి చెందిన తూర్పురాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను చంద్రశేఖర్‌రెడ్డి శాలువా కప్పి, పుష్ప గుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ గెలుపుకు సహకరించాలని ఆయన కోరారు. ఇందుకు స్పందించిన నేదురుమల్లి ముఖ్యమంత్రి ఆశయసాధనకోసం పాటుపడతానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలపుకోసం కృసిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అపుసా్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన హంగులతో గ్రంథాలయం ప్రారంభం



**వింజమూరు, ఫిబ్రవరి8ప్రభాతవార్త:** వింజమూరు శాఖ గ్రంథాలయం నూతన హంగులతో బు ధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దొంతు శారద ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వింజమూరు శాఖ గ్రంథాలయ అధికారిగా సుజాత నియమితులైనప్పటికీ గ్రం థాలయంలో కనీస సౌకర్యాలు లేక పోవడంతో లైబ్రేరియన్ చొరవతో అన్ని హంగులతో లైబ్ర రీరిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. ప్రధాన రహదారి కి సమీపంలో లైబ్రరీ ఉన్నా టాయిలెట్ సౌకర్యం గతంలో లేకపోవడంతో అ నేక ఇబ్బందులకు గురయ్యేవారన్నారు. ఇక్కడ విధులు నిర్వ హించేవారు కూడా తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారన్నారు. ప్రస్తుతం లైబ్రేరియన్ తన సొంత నిధులను వెచ్చించి అన్ని వసతులను ఏర్పాటు చేశారన్నారు. వింజమూరుకు చెందిన మద్దూరు రాజగోపాల్‌రెడ్డి కొంతమేర లైబ్రరీ అభివృద్ధిలో పాలుపంచుకోవడం అభినందనీయ మ న్నా రు. ప్రస్తుతం లైబ్రరీలో అత్య ధికశాతం అన్నిరకాల విజ్ఞానాన్ని సంపూర్ణంగా అందించేందుకు పుస్తక భాం ఢాగారం ఉందన్నారు. ఈ లైబ్ర రీకి ఎంతో చరిత్ర ఉందని, 19వ దశకంలో వక్ఫ్‌బోర్డు మంత్రి మహ్మదాలి షబ్బీర్, ఒంగోలు ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మాదాల జానకిరామ్ , వింజ మూరు మండలాధ్యక్షుడు గణపం బాలకృష్ణారెడ్డి, సర్పంచ్ పల్లాల నాగిరెడ్డి నేతృత్వంలో గ్రంథాలయ పక్కా భవనం ఏర్పాటైందన్నారు. ప్రస్తుతం గ్రంథాలయంలో అన్ని రకాల పోటీపరిక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నా యన్నారు. గ్రంథాలయాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు ఇటీవల 2వేల పుస్తకాలను కొనుగోలు చేశా మన్నారు. పోటీ పరిక్షలు వ్రాసే వారు ఈ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలన్నారు. లైబ్రేరియన్ సుజాత సంస్థ చైర్మెన్ దొంతు శారదను , జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్‌పార్టీ పిసిసిని యోజకవర్గ అధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి, పలు పాఠశాలల ప్రధానో పాధ్యాయులు పాల్గొన్నారు.

## శిశు గృహలోని శిశువు కోసం తల్లిదండ్రులు సంప్రదించండి



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసీడీయస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయ పరిధిలోని శిశు గృహనందు సంరక్షణలో ఉంచబడిన శిశువును జన్మనిచ్చిన తల్లిదండ్రులు ప్రచురణ తేదీ నుంచి 30 రోజుల్లోగా తగిన సాక్ష్యాధారాలతో సహా జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ సాధికార అధికారి వారి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా ఐసీడీయస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సౌజన్య తెలిపారు. బుధవారం ఆమె జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో మాట్లాడుతూ 30 రోజులలో శిశువుకు చెందిన తల్లిదండ్రులురానిని పక్షంలో శిశువును అనాథగా ప్రకటించబడుతుందని, ప్రభుత్వంచే నిర్దేశించబడిన నియమ నిబంధనల ప్రకారం ఆసక్తి కలిగిన వారికి దత్తత ఇవ్వడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. శిశువు కోసం తల్లిదండ్రులు శిశు గృహ( ఏఎస్ఎ), స్త్రీ మరియు శిశు అభివృద్ధి సంస్థ, రెవెన్యూ కాలనీ, ఎ.కె.నగర్, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాను, ఫోన్ నెం: 0861 2355477, 9000789793 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచండి



నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త: ఈ విద్యా సంవత్సరం జరగనున్న పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం గణనీయంగా పెరిగేందుకు వసతి గృహ సంరక్షణ అధికారులు విశేషంగా కృషి చేయాలని, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి వై.వెంకటయ్య కోరారు. బుధవారం జిల్లా కేంద్రమైన నెల్లూరులోని బీసీ వెల్‌ఫేర్ జిల్లా అధికారి వారి కార్యాలయంలో వసతి గృహ సంరక్షణ అధికారులు, సహాయ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వసతి గృహ సంరక్షణ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆవుల నరసింహం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహ సంరక్షణ అధికారులు కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు సంక్షేమ శాఖ అధికారులు తేజోవతి, సుధాకర్, శ్రీదేవి, సుకన్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి వెంకటయ్య మాట్లాడుతూ పదో తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు ప్రణాళికాబద్ధంగా చదివించి మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహార పదార్థాలు సరఫరా చేయాలని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, కోవిడ్ 19 నియమ నిబంధనలు పాటిస్తూ వసతిగృహాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

## సైదాపురం ఎస్ఐగా నాగబాబు బాధ్యతలు



**సైదాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** సైదాపురం మండలం నూతన ఎస్ఐగా పి.నాగబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎం.ఉమాశంకర్ వీఆర్‌కు బదిలీ అవడంతో ఆయన స్థానంలో నాగబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు అందరికీ అందుబాటులో ఉంటూ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పని చేస్తానన్నారు.

## భూములు పరిశీలించిన జేసీ



**సైదాపురం, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చాగణంరాజుపాళెం, జోగిపల్లి గ్రామాల్లోని భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాథ్ బుధవారం పరిశీలించారు. చాగణం రాజుపాళెం గ్రామంలో కాత్యాయని మైనింగ్ మినరల్స్ యాజమాన్యం తమ మైనింగ్‌కు రహదారి నిమిత్తం ప్రభుత్వ భూమిలో 50 సెంట్లు కావాలని కోరగా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పరిశీలించారు. అదేవిధంగా జోగిపల్లి గ్రామంలోని ఎస్టేట్ భూములను కూడా పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దారు విజయలక్ష్మి, డీటీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# యువతకు ఉపాధి కల్పించాలన్నదే సియం జగన్ లక్ష్యం

**కావలి రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైపుణ్య శిక్షణ, జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నారని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సీడాప్, ఎంప్లాయిమెంట్ కార్యాలయం, ఎపిఎస్ఎస్‌డిసి వారి ఆధ్వర్యంలో బుధవారం కావలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాను ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలో ఆసక్తి, అర్హత కల్గిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నైపుణ్య శిక్షణ, జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాకు 151 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. వారిలో 50 మంది నాయుడుపేటలోని గ్రీన్‌టెక్ ఇండ్రస్టీస్, నెల్లూరు శ్రీరాం సిటీ, శ్రీసిటీ హీరో మోటార్ కార్స్, అపోలో ఫార్మసీ, ప్లిప్కర్ట్, హెల్ప్ యువర్ నీడ్స్, దేవయాని ఇంటర్నేషనల్ తదితర కంపెనీలలో ఉపాధి కల్పించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కె.వి.సాంబశివారెడ్డి, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్‌కుమార్, డిఎస్‌డివో వినీల్‌కుమార్, ఎంపిపి ఆలూరి కొండమ్మ, ఎయంసి చైర్మన్ సన్నిబోయిన




ప్రసాద్ యాదవ్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, జెడియం పి.హైమావతి, సీడాప్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి సిబ్బంది, సీడాప్ ఎఫ్‌సి మేనేజర్, డిపి ట్రైనర్స్, జాబ్ కోఆర్డినేటర్స్, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 11న రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలకు జిల్లా జట్ల ఎంపికలు

**నెల్లూరు, ఫిబ్రవరి8 ప్రభాతవార్త-విద్య** ఫిబ్రవరి28నుండి విజయవాడ ఒల్గా అకాడమీలో నిర్వహించ తలపెట్టిన రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల ఎంపికలను ఈనెల 11న ఉదయం 9 గంటలనుండి నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో చేప్పట్టనున్నామని జిల్లా ఆర్చరీ అసోసియేషన్ కార్యదర్శి పావురాల వేణుగోపాల్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 29వ సీనియర్ ఇండియన్ రౌండ్, 42వ సీనియర్ రిక్వర్‌రౌండ్, 18వ సీనియర్ కాంఫౌండ్‌రౌండ్లలో పురుష, మహిళా అభ్యర్థులు ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చన్నారు. పోటీల్లో పాల్గొన దలచిన ఆశక్తి గల అభ్యర్థులు తమ కార్యాలయంలో వారి వారి పేర్లను నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9441955334 నెంబర్‌కు కాల్‌చేయ్యాలని ఆయన కోరారు.